విశ్వాసాన్ని పెంచి.. ఆర్థిక సహకారాన్ని మెరుగుపరిచి

భారత్‌కు మెరైన్ రఫేల్ జెట్స్

- విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కోసం 26 మెరైన్ రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఫ్రాన్స్‌కి వెళ్లారు.
- అజిత్ దోవల్ ఫ్రాన్స్‌కి చేరక ముందే మెరైన్ రఫేల్ యుద్ధ విమానాలకు సంబంధించి తుది ధరను భారత్‌కు సమర్పించింది.
- భారత నావికాదళం సరికొత్త విమాన వాహక నౌకను పూర్తిస్థాయిలో వినియోగించుకొనేందుకు ఈ ఒప్పందం చాలా ముఖ్యం.
- ఈ ఒప్పందం కుదిరితే, డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫేల్ మెరైన్ జెట్‌లు ప్రస్తుతం భారత నావికాదళంలో ఉన్న మిగ్-29లను భర్తీ చేస్తాయి.
- ఈ సరికొత్త రఫేల్ మెరైన్ జెట్లలో భారత్ అభివృద్ధి చేసిన ఉత్తమ్ రాడార్‌ను కూడా అనుసంధానించాల్సి ఉంటుంది. ఈ పాజెక్టుకు సుమారు 8 ఏళ్ల సమయం పడుతుందని అదే సమయంలో ఫ్రాన్స్‌కు చెల్లింపులు కూడా చేయాల్సివస్తుంది.
- దేశీయంగా తయారుచేసిన అస్త్ర, రుద్రం క్షిపణులను కూడా ఈ విమానాలకు ఇంటిగ్రేడ్ చేయాలని భారత్ ఫ్రాన్స్‌ను కోరుతుంది.
- వాయుసేనకు అవసరమైన 40 డ్రాప్ ట్యాంక్‌ల కొనుగోలు, స్వల్ప సంఖ్యలో వర్క్‌స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాలు కూడా ఈ ఒప్పందంలో ఉన్నాయి.

6వ జలాంతర్గామి వాగ్‌షీర్

- భారత నౌకాదళానికి చెందిన జలాంతర్గామి వాగ్షీర్ ట్రయల్స్ తుది దశకు చేరుకోవడంతో డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.

జలాంతర్గామి వాగ్‌షీర్

- దీన్ని ముంబైలోని మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించింది.
- ఇది డీజిల్-ఎలక్ట్రిక్ అటాక్ సబ్‌మెరైన్
- కల్వారి-క్లాస్ (స్కార్పీన్) లేదా ప్రాజెక్టు 75 కింద ఆరో జలాంతర్గామిగా వాగ్‌షీర్‌ను అభివృద్ధి చేశారు.
- దీని తయారీకి రూ. 23,562 కోట్లు ఖర్చు పెట్టారు.
- నీటి అడుగున సామర్థ్యాలను పెంచేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.
- ఇది ఫ్రెంచ్ నేవల్ గ్రూప్ వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా రూపొందించబడింది.
- యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్, లాంగ్-రేంజ్ స్ట్రైక్స్, స్పెషల్ ఆపరేషన్లు, ఇంటెలిజెన్స్ వంటి వివిధ కార్యకలాపాలను ఇది నిర్వహించగలదు.
- 2023, మే 19న తొలి సముద్ర ప్రయోగాలను ప్రారంభించగా దీని ట్రయల్స్ చివరి దశకు చేరుకున్నాయి.
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరో మూడు జలాంతర్గాములను నిర్మించడానికి ఫ్రాన్స్‌తో భారత్ చర్చలు జరుపుతున్నది.

ప్రాజెక్ట్-75

- ప్రాజెక్ట్-75 కింద స్వదేశీ పరిజ్ఞానంతో జలాంతర్గాములను నిర్మించాలన్న లక్ష్యంతో 1997లో ప్రారంభించారు.
- ఈ ప్రాజెక్ట్ రెండు దశలుగా విభజించారు మొదటి దశ, రెండో దశ.
- మొదటి దశలో మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ వద్ద కొన్ని జలాంతర్గాములను నిర్మించాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.
- రెండో దశలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి అదనపు జలాంతర్గాములను నిర్మించడానికి ప్రణాళికలు చేర్చారు.
- 1999లో, రక్షణ మంత్రిత్వ శాఖ (MoD) 30 సంవత్సరాల వ్యవధిలో మొత్తం 24 జలాంతర్గాములను నిర్మించే ప్రణాళికను ఆమోదించింది.

ఆర్థిక పరిమితుల కారణంగా, కల్వరి క్లాస్‌కి చెందిన ఆరు జలాంతర్గాములు:

- INS కల్వరి, INS ఖండేరి, INS కరంజ్, INS వేల, INS వాగిర్, INS వాగ్‌షీర్‌కు మాత్రమే 2030ల మధ్య నాటికి కార్యకలాపాలు చేపట్టడానికి అనుమతిచ్చింది.

'క్రూయిజ్ భారత్ మిషన్'

- దేశంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు 'క్రూయిజ్ భారత్ మిషన్ ' కార్యక్రమాన్ని కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.
- ఈ మిషన్‌లో భాగంగా 10 సముద్ర క్రూయిజ్ టెర్మినల్స్, 100 రివర్ క్రూయిజ్ టెర్మినల్స్, ఐదు ఓడరేవుల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు.

మిషన్ లక్ష్యం : దేశంలో ఉన్న అన్ని సర్క్యూట్లను కలిపేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం.

- సముద్ర-నౌకాశయ, నదీ, ద్వీప-దేశాంతర్గత, ప్రాంతాలను మూడు కీలక క్రూజ్ విభాగాలుగా వచ్చే ఐదేళ్లలో(2029 నాటికి) అభివృద్ధి చేయడం. సందర్శనకు ఉద్దేశించిన ఓడరేవులు, క్రూయిజ్ పర్యాటకుల సంఖ్యను రెట్టింపు చేయడం.
- యూఏఈ, మాల్దీవులు, సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్, మయన్మార్, బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి పొరుగు దేశాలతో క్రూయిజ్ భాగస్వామ్యం ఏర్పాటు చేయడమే ప్రధాన ఉద్దేశం.

భారత్, ఉజ్బెకిస్థాన్‌ల ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం

- ఈ ఒప్పందంపై భారత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఉజ్బెకిస్థాన్ ఉపప్రధాని ఖోర్జయెవ్ జంషీద్ అబ్దుఖకిమోవిచ్‌లు తాష్కెంట్‌లో సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచడం, ఆర్థిక సహకారాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఉజ్బెకిస్థాన్-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు

- 2024, ఆగస్టు నాటికి భారతదేశం ఉజ్బెకిస్థాన్‌లో 20 మిలియన్ డాలర్ల విదేశీ నేరుగా పెట్టుబడులను పెట్టింది. ముఖ్యంగా ఫార్మాస్యూటికల్స్, వినోద పార్కులు, ఆటోమొబైల్ భాగాలు, అతిథి సేవల రంగాల్లో పెట్టుబడులు పెట్టింది.
- భారతదేశం ఉజ్బెకిస్థాన్‌లోని 10 వాణిజ్య భాగస్వాములల్లో ఒకటి.

- 2023కి సంబంధించి పరస్పర వాణిజ్యం 756.60 మిలియన్ డాలర్ల విలువను కలిగి ఉంది.
- భారతదేశం ఉజ్బెకిస్థాన్‌కు ఎగుమతులు ప్రధానంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు, వాహన భాగాలు, యంత్రాంగాలుగా ఉన్నాయి. కాగా, దిగుమతులు ఎక్కువగా పండ్లు, కూరగాయల ఉత్పత్తులు, రసాయనాలు ఉన్నాయి.
- మొత్తం భారతీయ పెట్టుబడులు ఉజ్బెకిస్థాన్‌లో 61 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఫార్మా, బట్టలు, వ్యవసాయం, ఖనిజాలు వంటి విభిన్న రంగాల్లో పెట్టుబడులపై చర్చలు జరుగుతున్నాయి.

ముఖ్యాంశాలు

- పెట్టుబడులు వసూలు (Expropriation) నుంచి రక్షణ పొందుతాయి.

ఈ ఒప్పందం పెట్టుబడి కార్యకలాపాల్లో స్వచ్ఛతను ప్రోత్సహించడానికి, నష్టాలకు

- పరిహారం విధానాలను నిర్దేశించడానికి దోహదం చేస్తుంది.

రోబోటిక్ మ్యూల్స్‌ను ప్రవేశపెట్టిన భారత సైన్యం

- 100 రోబోటిక్ మల్టీ-యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్లను యుద్ధ ప్రాంతాల్లో, ముఖ్యంగా ఎత్తయిన ప్రాంతాల్లో వినియోగించడానికి భారత సైన్యం ఇటీవల ప్రవేశపెట్టింది.

రోబోటిక్ మ్యూల్స్ ఎందుకు ?

- దేశ సరిహద్దుల్లో, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైన్యానికి సహాయ సహకారాలను అందించడం, సరకులను రవాణా చేయడంలో కంచర గాడిదలు కీలకపాత్రను పోషిస్తాయి. ఇటువంటి ప్రాంతాల్లో వీటి అవసరం ఉన్నప్పటికీ భారత సైన్యం 2030 నాటికి కంచరగాడిదలను వినియోగించడం 50-60%కి తగ్గించి రోబోటిక్ మ్యూల్స్‌ను వినియోగించాలని భావిస్తుంది.
- 'రోబోటిక్ మ్యూల్' కుక్క ఆకారంలో రూపొందించిన రోబోట్, ఇది కఠినమైన ప్రాంతాల్లో పర్యవేక్షణ, తేలికపాటి బరువులను రవాణా చేయడానికి సహాయపడుతుంది.
- ఈ రోబోట్లు -40 నుంచి +55 డిగ్రీల సెల్సియస్ వరకు అత్యధిక ఉష్ణోగ్రతల్లో కూడా పనిచేయడంతో పాటు 15 కేజీల బరువును మోయగలవు. వీటిని లాజిస్టిక్స్ డ్రోన్‌లు పర్యవేక్షిస్తాయి.
- ఇవి వస్తువులను గుర్తించడానికి ఎలక్ట్రో-ఆప్టిక్స్, ఇన్ఫ్రారెడ్ టెక్నాలజీతో అమర్చబడి ఉంటుంది. ఇవి నదుల లోపల కూడా కదిలే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.
- ఇది భారత సైన్యానికి మానవ జీవితాలను ప్రమాదంలో పడకుండా నిఘా సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుంది.
- చైనా ఇప్పటికే తన సైనిక కార్యకలాపాల్లో రోబోటిక్ డాగ్స్‌ను ప్రవేశపెట్టింది.

అమెరికాలో తుపాకీ నియంత్రణకు కొత్త చట్టం

- అమెరికాలో నానాటికీ పెరుగుతున్న తుపాకుల సంస్కృతి(గన్ కల్చర్)ని అరికట్టడానికి దేశాధ్యక్షుడు జో బైడెన్ అమెరికా అత్యున్నత అధికారమైన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించి కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం(27.09.2024) సంతకం చేశారు.
- ఈ కొత్త చట్టం పకారం, లైసెన్స్ లేని తుపాకులు, సీరియల్ నంబర్‌లేని తుపాకులు, 3డీ పద్ధతిలో ముద్రించిన తుపాకుల కట్టడి, నిషేధంపై ప్రధానంగా దృష్టి సారిస్తారు.
- అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సర్వే ప్రకారం, 2020లో 4,368 మంది పిల్లలు తుపాకుల కారణంగా మరణించారు. 2019లో ఈ సంఖ్య 3,390 కాగా, 2021లో 4,752కు చేరింది. జార్జియాలోని పాఠశాలలో ఇటీవల జరిగిన కాల్పుల్లో నలుగురు మృతిచెందగా తొమ్మిది మంది గాయపడ్డారు.
- ఈ చట్టం ప్రకారం సాధారణ గన్, పిస్టల్‌ను ఆటోమేటిక్ మెషీన్ గన్‌గా మార్చే యంత్రాలను నిషేధించే పూర్తి అధికారం ప్రభుత్వానికే ఉండనుంది.
- ఈ కొత్త చట్టంపై ముసాయిదా రూపకల్పన బాధ్యతలను 2023లో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు అప్పగించడం జరిగింది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

సీమెట్‌లో....

సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సీమెట్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 31
- **పోస్టులు:** సీనియర్ ఇన్‌చార్జీ, అనలిస్ట్, ఆపరేటర్, హెల్పర్, జూనియర్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ తదితరాలు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** అక్టోబర్ 24, 25
- **వెబ్‌సైట్:** www.cmet.gov.in

రబ్బర్ బోర్డ్‌లో...

రబ్బర్ బోర్డ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్
- **అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు**
- **చివరితేదీ:** నవంబర్ 13
- **వెబ్‌సైట్:** https://rubberboard.gov.in

పవన్ హాన్స్‌లో...

ప్రభుత్వ సంస్థ పవన్ హాన్స్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** ట్రెయినీ టెక్నీషియన్, అసిస్టెంట్, జేఈ, స్టేషన్ ఇన్‌చార్జీ
- **విభాగాలు:** మెటీరియల్స్, హెచ్ఆర్& అడ్మిన్, సివిల్, ఆర్‌సీఎస్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 28
- **వెబ్‌సైట్:** www.pawanhans.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : జనరల్ ఎస్సే, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

నీలగిరి మౌంటైన్ రైల్వే ఏ రాష్ట్రంలో ఉంది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. 2024 యూఎస్ పురుషుల విభాగంలో విజేతగా నిలిచిన క్రీడాకారుడు?
   1) జనిక్ సిన్నెర్ 2) టేలర్ ఫ్రిట్జ్
   3) ఆండీ ముర్రే 4) జకోవిచ్
2. జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్‌గా కేంద్రం నియమించిన 2016 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి?
   1) కె.జీవన్ బాబు
   2) వినయ్ గోయల్
   3) అజయ్ మిశ్రా
   4) వినోద్ కుమార్
3. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విడుదల చేసిన 200 నాటౌట్ డాక్యుమెంటరీ ఏ వార్తాపత్రిక ప్రస్థానాన్ని తెలియజేస్తుంది?
   1) దక్కన్ క్రానికల్ 2) ది హిందూ
   3) ఢిల్లీ సమాచార్ 4) ముంబయి సమాచార్
4. అరుణ్ గోయల్ ఏ దేశానికి తదుపరి భారత రాయబారిగా కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నియమించింది?
   1) క్రొయేషియా 2) చెక్ రిపబ్లిక్
   3) తుర్కియే 4) ఐస్‌ల్యాండ్
5. కేంద్ర ఆర్థిక శాఖ నూతన కార్యదర్శిగా క్యాబినెట్ నియామకాల కమిటీ ఇటీవల ఎవరిని నియమించింది?
   1) తుహిన్ కాంత పాండే
   2) టీవీ సోమనాథన్
   3) ప్రీతమ్ సింగ్
   4) నారాయణ శర్మ

జవాబులు

1. 1	2. 2	3. 4	4. 1
5. 1			

1. 2024, సెప్టెంబర్ 14న హిందీ దివస్ వేడుకల సందర్భంగా హిందీ భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన వారిలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎవరికి రాజభాషా కీర్తి పురస్కారం అందించింది?
   1) వి. శ్రీనివాస్
   2) ఆర్. కృష్ణప్రసాద్
   3) వి. రమణమూర్తి
   4) ఎస్. ఘోష్
2. సెంటర్ ఫర్ రూరల్ ఎంటర్‌ప్రైజెస్ యాక్సిలరేషన్ త్రూ టెక్నాలజీ కార్యక్రమాన్ని ఎంఎస్ఎస్ఈ పరిశ్రమల అభివృద్ధికి నూతన టెక్నాలజీ ఎక్కడ ప్రారంభించారు?
   1) జమ్మూకశ్మీర్ 2) లేహ్
   3) గాంధీనగర్ 4) మైసూర్
3. స్మైల్ పే అనే ఫేషియల్ పేమెంట్ సిస్టమ్‌ను ఏ ప్రైవేటు రంగ రుణదాత పరిచయం చేసింది?
   1) యాక్సిస్ బ్యాంకు
   2) ఐసీఐసీఐ బ్యాంకు
   3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
   4) ఫెడరల్ బ్యాంకు
4. వియత్నాంలోని యాగీ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు సాయం కోసం ఇండియా ప్రారంభించిన ఆపరేషన్ పేరు?
   1) ఆపరేషన్ గరుడ
   2) ఆపరేషన్ సదావ్
   3) ఆపరేషన్ సపోర్ట్
   4) ఆపరేషన్ గంగా
5. ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ ఫైనల్ విజేతగా నిలిచిన క్రీడాకారుడి పేరు?
   1) నీరజ్ చోప్రా
   2) అండర్‌సన్ పీటర్స్
   3) జూలియన్ వెబర్
   4) అబ్దుల్ షాహిద్
6. ఏ దేశంలో జీ20 వ్యవసాయ మంత్రివర్గ సమావేశంలో 2024, సెప్టెంబర్ 12-13న భారత్ పాల్గొంది?
   1) ఫిలిప్పీన్స్ 2) అర్జెంటీనా
   3) ఇండోనేషియా 4) బ్రెజిల్
7. కల్వరి సబ్‌మెరైన్ ఎస్కేప్ ట్రైనింగ్ ఫెసిలిటీ విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ శాతవాహనలో ఏ పేరుతో నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంథార్కర్ ప్రారంభించారు?
   1) త్రినేత్ర 2) వినేత్ర
   3) సునేత్ర 4) ప్రనేత్ర
8. బ్రిక్స్ లిటరేచర్ ఫోరమ్ 2024, సెప్టెంబర్ 11న ఏ దేశంలో అధికారికంగా ప్రారంభించారు?
   1) రష్యా 2) ఇండియా
   3) శ్రీలంక 4) చైనా
9. 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 18 నుంచి 21 వరకు ఏ దేశంలో నిర్వహించారు?
   1) ఇండియా 2) మెక్సికో
   3) అమెరికా 4) ఫ్రాన్స్
10. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో మొదటి కంటైనర్ పాఠశాల ప్రారంభించారు?
   1) ములుగు 2) భూపాలపల్లి
   3) కొత్తగూడెం 4) పెద్దపల్లి
11. సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ)కు డైరెక్టర్ జనరల్‌గా 2024, సెప్టెంబర్ 13న కేంద్రం ఎవరిని నియమించింది?
   1) విశాల్ గున్ని
   2) ప్రసాద్ దేశాయ్
   3) అమ్రిత్ మోహన్ ప్రసాద్
   4) బిపిన్ మోహన్
12. 13వ శతాబ్దపు తెలుగు లిపిలో ఉన్న కాకతీయుల కాలం నాటి శాసనాన్ని ఇటీవల ఎక్కడ కనుగొన్నారు?
   1) చిత్తూరు
   2) యాదాద్రి భువనగిరి
   3) పశ్చిమ గోదావరి
   4) కరీంనగర్
13. బలహీనంగా, కూలిపోయే స్థితిలో ఉన్న వంతెనల గురించి ముందుగా హెచ్చరించే డిజిటల్ పరికరాన్ని ఇటీవల రూపొందించిన ఐఐటీ పేరు?
   1) ఐఐటీ హైదరాబాద్
   2) ఐఐటీ ముంబయి
   3) ఐఐటీ మండి
   4) ఐఐటీ గువాహాటి
14. ప్రతిష్ఠాత్మక ఐఐఎఫ్ఏ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2024 అందుకున్న తెలుగు నటి?
   1) మృణాల్ ఠాకూర్
   2) నిత్యామీనన్
   3) నివేద థామస్
   4) సమంత
15. ఇటీవల ప్రధానమంత్రి SEMI Con India 2024ను ఇండియా మార్ట్‌లో ఎక్కడ ప్రారంభించారు?
   1) గ్రేటర్ నోయిడ
   2) భోపాల్
   3) జైపూర్ 4) గాంధీనగర్
16. ఏ దేశం ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌లో 101వ సభ్య దేశంగా చేరింది?
   1) పాకిస్థాన్ 2) నేపాల్
   3) భూటాన్ 4) క్రొయేషియా
17. ఇటీవల వార్తల్లో నిలిచిన 'మికానియా మైక్రోంత' అంటే ఏమిటి?
   1) కొత్త టీబీ వ్యాక్సిన్
   2) సింథటిక్ ఫుడ్ డై
   3) ఇన్‌వాసివ్ వీడ్
   4) క్రిమిసంహారిణి
18. నీలగిరి మౌంటైన్ రైల్వే ఏ రాష్ట్రంలో ఉంది?
   1) అసోం
   2) హిమాచల్ ప్రదేశ్
   3) ఉత్తరాఖండ్ 4) తమిళనాడు
19. 'గ్రీనింగ్ స్టీల్' పాత్ వే టు సస్టెయినబిలిటీ' కార్యక్రమాన్ని ఏ మంత్రిత్వ శాఖ నిర్వహించింది?
   1) మినిస్ట్రీ ఆఫ్ స్టీల్
   2) సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
   3) మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రినవబుల్ ఎంట్రీ
   4) మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం
20. దక్షిణ-2024 కోసం అంతర్జాతీయ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ డే థీమ్ ఏమిటి?
   1) ప్రపంచం కోసం మంచి ఆవిష్కరణలు
   2) అభివృద్ధి కోసం టెక్నాలజీ
   3) అంతర్జాతీయ కలయికలు
   4) షేపింగ్ ఏ బ్రైటర్ ఫ్యూచర్ ఫర్ ది గ్లోబల్ సౌత్
21. పీఎం ఈ డ్రైవ్ పథకానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఇది ఏ మంత్రిత్వ శాఖకు చెందింది?
   1) ఆర్థిక మంత్రిత్వ శాఖ
   2) భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ
   3) చేనేత మంత్రిత్వ శాఖ
   4) సహకార సంఘాల మంత్రిత్వ శాఖ
22. పేటీఎం అనుబంధ సంస్థలైన డబ్ల్యూఈపీఎల్, ఓటీపీఎల్ ల కొనుగోలును ఏ ఫుడ్ డెలివరీ కంపెనీ పూర్తి చేసింది?
   1) స్విగ్గీ 2) జొమాటో
   3) ఉబర్ ఈట్స్
   4) ఫుడ్ పాండా
23. 'యూనిఫైడ్ కొలేటరల్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్' అందించడానికి సోహన్ లాల్ కమోడిటీ మేనేజ్‌మెంట్‌కు ఏ బ్యాంకు సహకరించింది?
   1) యాక్సిస్ బ్యాంకు
   2) ఐసీఐసీఐ బ్యాంకు
   3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
   4) సౌత్ ఇండియా బ్యాంకు
24. ఇండాస్-ఎక్స్ సమ్మిట్ మూడో ఎడిషన్ ఎక్కడ జరిగింది?
   1) కాలిఫోర్నియా
   2) న్యూఢిల్లీ
   3) హైదరాబాద్
   4) శాన్‌ఫ్రాన్సిస్కో

జవాబులు

1. 1	2. 2	3. 4	4. 2
5. 2	6. 4	7. 2	8. 1
9. 2	10. 1	11. 3	12. 2
13. 3	14. 4	15. 1	16. 2
17. 3	18. 4	19. 1	20. 4
21. 2	22. 2	23. 4	24. 1

1. అష్టలక్ష్మి మహోత్సవం కోసం వెబ్‌సైట్‌ను ఎవరు ప్రారంభించారు?
   1) అమిత్ షా 2) మోదీ
   3) జేపీ నడ్డా
   4) జ్యోతిరాదిత్య సింధియా
2. అజర్‌బైజాన్ ఫార్ములా వన్ గ్రాండ్ ప్రీ 2024 విజేత?
   1) ఆస్కార్ పిస్టర్
   2) లేవిస్ హామ్మిల్టన్
   3) మాక్స్ వెర్‌స్టాపెన్
   4) చార్లెస్ లేక్లర్క్
3. విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తలో కనిపించిన అన్మోల్ ఖర్బ్ ఏ క్రీడతో సంబంధం కలిగి ఉన్నారు?
   1) టెన్నిస్ 2) బ్యాడ్మింటన్
   3) ఫుట్‌బాల్ 4) ఆర్చరీ
4. ఇటీవల భారత నౌకాదళం ద్వారా ప్రారంభించిన వినేత్ర అంటే ఏమిటి?
   1) కల్వరీ క్లాస్ సబ్‌మెరైన్ ఎస్కేప్ ట్రెయినింగ్
   2) ఇండియన్ నేవీ సబ్‌మెరైన్ కాలేజ్
   3) రాడార్ సిస్టం కల్పన
   4) భారత నౌకాదళ సబ్‌మెరైన్
5. నాలుగో ఆర్ ఈ ఇన్వెస్ట్ గ్లోబల్ ఇండస్ట్రియల్ మీట్‌ను ప్రధాని మోదీ ఏ నగరంలోని మహాత్మ మందిర్‌లో ప్రారంభించారు?
   1) ఇండోర్ 2) గాంధీనగర్
   3) గురుగ్రామ్ 4) సూరత్
6. ప్రపంచ ఓజోన్ రోజును ఏటా ఎప్పుడు జరుపుకొంటారు?
   1) సెప్టెంబర్ 14
   2) సెప్టెంబర్ 15
   3) సెప్టెంబర్ 16
   4) సెప్టెంబర్ 17
7. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదించిన ప్రకారం యూఎస్‌డీ 5.25 బిలియన్ల గణనీయమైన పెరుగుదలను అనుసరించి దేశ ఫారెక్స్ నిల్వలు చేరుకున్న రికార్డు మొత్తం కింది వాటిలో ఏది?
   1) యూఎస్‌డీ 683.958 బిలియన్లు
   2) యూఎస్‌డీ 689.235 బిలియన్లు
   3) యూఎస్‌డీ 700.120 బిలియన్లు
   4) యూఎస్‌డీ 675.370 బిలియన్లు
8. తొమ్మిదవ జంస్కార్ పండుగ 2024 జరుపుకొనే రాష్ట్రం?
   1) లడఖ్ 2) నాగాలాండ్
   3) అరుణాచల్ ప్రదేశ్
   4) మణిపూర్
9. ఇరాన్ సంవత్సరంలో రెండో ఉపగ్రహాన్ని 550 కిలోమీటర్ల కక్ష్యలోకి ఏ పేరుతో విజయవంతంగా ప్రయోగించింది?
   1) ఆర్యభట్ట 2) చమ్రాన్-1
   3) ఎ1-అమోల్ 4) ఫాలక్
10. భారత్ పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టర్ దూరదర్శన్ సెప్టెంబర్ 15న తన ప్రయాణాన్ని ప్రారంభించి ఎన్ని సంవత్సరాలు అవుతుంది?
   1) 50 2) 55
   3) 60 4) 65
11. నాలుగో దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ 2024లో ఎన్ని దేశాలు పాల్గొన్నాయి?
   1) 5 2) 6 3) 7 4) 8
12. పీఎం మోదీ దేశ మొదటి వందే మెట్రోను ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఇప్పుడు ఏ నగరాల మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైల్ సేవగా పేరు మార్చారు?
   1) భుజ్, అహ్మదాబాద్
   2) న్యూఢిల్లీ, మీరట్
   3) భుజ్, వారణాసి
   4) న్యూఢిల్లీ, అహ్మదాబాద్

జవాబులు

1. 4	2. 2	3. 2	4. 1
5. 2	6. 3	7. 2	8. 1
9. 2	10. 4	11. 3	12. 1

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639